క్లుప్తంగా

మహిళా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

● పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి



గుండ్లసముద్రంలో రుణమేళా సభలో మాట్లాడుతున్న డాక్టర్ బేబీరాణి

మద్దిపాడు: గ్రామాల్లోని మహిళా పాడిరైతులు అమూల్ కేంద్రాల్లో పాలుపోసి ప్రభుత్వం కలిఎంచే గిట్టుబాటు ధరలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు కె.బేబిరాణి పేర్కొన్నారు. మండలంలోని గుండ్లసముద్రం రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం మెగాలోన్ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన జేడీ మాట్లాడుతూ.. జగనన్న పాలవెల్లువ ద్వారా అమూల్ కేంద్రానికి పాలుపోస్తున్న మహిళా పాడి రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలు గేదెలు లేదా ఆవులు కొనుగోలు చేసుకునేందుకు పీడీసీసీ బ్యాంక్ లోన్ మంజూరు చేస్తుందన్నారు. అలాగే పశుపోషణకు చికిత్సకు అవసరమయ్యే కేసీసీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 60 శాతం సబ్సిడీపై సమీకృత దాణా, 75 శాతం సబ్సిడీపై గడ్డి జొన్నలు అందజేయనున్నట్లు తెలిపారు. 40 శాతం సబ్సిడీపై చాఫ్‌కట్టర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. సిబిల్ స్కోర్ 650 ఉంటే పీడీసీసీ బ్యాంక్ లోను మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ‌ఓ బ్రహ్మయ్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వేణు, గ్రామ సర్పంచ గురిజాల మరియదాసు, పశు వైద్యాధికారిణి శ్రావణి, పీడీసీసీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఏహెచ్‌ఎం రాంబాబు, మల్లికార్జున, జాషువా సురేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని ఎమ్మెల్యే, ఎన్జీ రంగ వర్శిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం యడవల్లి, దిరిశవంచ పంచాయతీల్లోని వైఎస్సార్ సీపీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోని లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి ఆదర్శ ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. నవరత్నాల పథకాలతో పార్టీల కతీతంగా సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటల్లో అందాయని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రభుత్వ లబ్ధిపై ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంగా పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగానాయకులరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కాసుల గురవయ్య, సర్పంచ్‌లు, స్థానిక నాయకులు అల్లాటిపల్లి ప్రసాద్‌రెడ్డి, గుంటూరు వెంకటేశ్వర్లు, జీవరత్నం, మాలి, చందు, ఓట్టి వేళ్ల రంగబాబు, కత్తి యోగయ్య, ఇస్మాయిల్, వెంకటేశ్వర్లు, అబ్రహం, యేసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా వార్డుల్లో అభివృద్ధి

పట్టణంలోని అన్ని వార్డుల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని చింతలపాలెంలోరూ.15 లక్షల జీజీవై గ్రాంటుతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చింతలపాలెం గ్రామాన్ని సంపూర్ణ అభివృద్ధి చేసేందుకు అధికారులను ఆదేశించారు. నిక కౌన్సిలర్లు నక్కా ఉమా దేవి, పెన్నా నాగమ్మ, రామన ప్రశాంతి, దేవరాజ్‌ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఏఈ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అలసత్వం సహించను

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: 'పట్టణంలోని పారిశుధ్యం అధ్వాన్నంపై అన్ని వార్డుల నుంచి తనకు ఫిర్యాదులు అందుతున్నాయి.. కనీసం బాధ్యతగా వ్యవహరించడం లేదు. నిర్లక్ష్యంగా వీడకపోతే తగు చర్యలు తీసుకుంటాన'ని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్శిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం మున్సిపల్, సచివాలయ శానిటేషన్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా డ్రైనేజీ కాలువల పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డుల్లో శానిటేషన్ చర్యలు చేపట్టినప్పుడు అక్కడి తక్షణం చేయాల్సిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ శానిటేషన్ అధికారులు, సచివాలయ శానిటరీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారికి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ డీవీఎస్ నారాయణరావు ఆదేశించారు. ప్రతి రోజు జరిగే పారిశుధ్య చర్యలపై తక్షణ నివేదికలను తయారు చేయాలన్నారు. స్థానిక వార్డులో జరిగే శానిటేషన్ ప్రక్రియ, దిన చర్యలపై స్థానిక ప్రజాప్రతినిధులతో వారంలో ఒక రోజు కచ్చితంగా చర్చించాలన్నారు. తొలుత మున్సిపల్ పాలక వర్గంతో ఎమ్మెల్యే సమీక్షించారు. వార్డులో చేపట్టాల్సిన తక్షణ పనుల గూర్చి చర్చించారు. కౌన్సిలర్లు విన్నవించిన నీరు, విద్యుత్, డ్రైనేజీ సమస్యలపై తక్షణ చర్యలు స్పందించి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగానాయకులరెడ్డి, సాల్మన్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత,దేవకి రాజీవ్, రాజారెడ్డి, దేవరాజ్, షఫీ, రామనబోయిన శ్రీనివాస్, నక్కా రామకృష్ణ, పెన్నా ఏడుకొండలు, దేవరాజ్, పులి శ్రీను, ఎస్కే ఖాశింసా, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దాసరి మురళీ, దేవకి రాజేష్, శ్రీ రాం సతీష్, చింతం శ్రీను, ఎస్కే ఖాజా, అబ్రహం లింకన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం

వలేటివారిపాలెం: ఇంటి వద్దకే వైద్యం అనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం చాలా ఆనందనీయమని ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ మణిదీపిక అన్నారు. మండలంలోని కాకుటూరు, బొంతవారిపాలెం, చెర్లోపాలెం గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, షుగర్, బీపీ వ్యాధులతో బాధపడుతున్న 70 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మెనూ విధిగా అమలు చేయాలి

పామూరు: భోజన మెనూ విధిగా అమలుచేయాలని జీసీడీఓ ప్రమోద ఎస్‌వో రేష్మకు సూచించారు. స్థానిక కేజీబీవి విద్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికక తనిఖీచేశారు. ఈ సందర్భంగా రికార్డులు, విద్యాలయ ప్రాంగణం, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాల బోధనలో సమస్యలు ఏమైనా ఉంటే ఎస్‌ఓ దృష్టికి తీసుకుపోవాలన్నారు. 9వ తరగతి విద్యార్థుల ట్యాబ్‌లను పరిశీలించి అవి ఉపయోగించుకునే విధానంపై వారితో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏపీటీఎల్ ఎండీ నియామకంపై హర్షం



సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మురళీమోహన్

వెలిగండ్ల: ఏపీ టవర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్‌గా మండలంలోని పి.నాగులవరం పంచాయతి గుమ్మలకర్రకు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి దమ్ము మురళీ మోహన్‌ను నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.



నూరుశాతం ఫలితాలపై దృష్టి సారించాలి



కేజీబీవీలో రికార్డులు తనిఖీచేస్తున్న జీసీడీఓ ప్రమోద

పామూరు: పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినులు నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలుచేసుకోవాలని జీసీడీఓ ప్రమోద అన్నారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో రికార్డులు, మధ్యాహ్న భోజన మెనూ, స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో వసతులు, పాఠ్యాంశాల బోధనపై అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా 9వ తరగతి విద్యార్థుల ట్యాబ్‌లను పరిశీలించి వాటి పనితీరు, ఉపయోగంపై విద్యార్థులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధన దిశగా విద్యనభ్యసించాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓ కటకం సజన, వి.ఆదిలక్ష్మి, సిబ్బంది ఈవీ నాగవాణి ఉన్నారు.

వినికిడి యంత్రం పంపిణీ



వినికిడి యంత్రం పంపిణీ చేస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: టంగుటూరు గ్రామానికి చెందిన సీతారామయ్య వినికిడి లోపంతో బాధపడుతున్నట్లు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన జిల్లా అధికారులతో మాట్లాడి మంజూరు చేయించిన వినికిడి యంత్రాన్ని శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, మన్నం వెంకయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి పోకూరి కొటయ్య, దద్దాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

● డాక్టర్ సుజయ్ కుమార్



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుజయ్ కుమార్

జరుగుమల్లి: జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ పి.సుజయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పాలేటిపాడు గ్రామంలో జగనన్న కాలనీని ప్రత్యేకాధికారి శుక్రవారం సందర్శించి లబ్ధిదారులతో సమావేశమయ్యారు. జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న వారికి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి నీటి కుళాయి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచితంగా విద్యుత్ మీటరు, కాలనీల్లో బజారు లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీలో 40 శాతం ఇళ్ళు నిర్మించుకుంటే సైడు కాలువల నిర్మాణం, రోడ్లు, నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. జరుగుమల్లి ఎంపీడీఓ కె.జలజాక్షి, గృహ నిర్మాణ ఏఈ అవినాష్, పాలేటిపాడు సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

వరికూటికి ధన్యవాదాలు



వరికూటికి ధన్యవాదాలు తెలుపుతున్న ప్రధాన కార్యదర్శిగా కోటయ్య

టంగుటూరు: వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి కృషి చేసిన వరికూటి అశోక్‌బాబును కొండపి మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన పోకూరి కోటయ్య శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, మాజీ టంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, కొమ్మాలపాటి మదన్ మోహన్, చుండూరి సురేష, శారీమందిర్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



విశిష్ట అలంకరణలో వాసవీమాత మూల విగ్రహమూర్తి



నర్సింగోలులో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న రామకృష్ణ

ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అష్టోత్తర శతగాజులతో పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారికి దంపతులతో ఊంజల్ సేవ నిర్వహించారు.

నర్సింగోలులో సామూహిక వరలక్ష్మీ వ్రతం

జరుగుమల్లి: మండలంలోని నర్సింగోలు గ్రామంలో గంగా పార్వతి సమేత రామలింగేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం వేద పండితులు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్వతి అమ్మవారికి కుంకుమార్చన, మంగళ హారతి, మంత్ర పుష్పార్చన విశేష పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

పామూరు: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు ఉపవాసాలతో తమ నివాస గృహాల్లో ప్రత్యేక అలంకరణతో చేసిన మందిరాలలో లక్ష్మీదేవి అమ్మవారిని ఏర్పాటుచేసుకుని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కుంకుమార్చన, సహస్రనామార్చనలు, అష్టోత్తరాలు నిర్వహించారు. స్థానిక వాసవీమాత, మండలంలోని గంగాభవాని ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించగా, మహాలక్ష్మిదేవి, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానాల్లో అర్చకులు రాయప్రోలు తులసీనాథ్, జేవీఎస్ ప్రసాద్‌లు ప్రత్యేకపూజలు నిర్వహించారు. యేల్చూరి బాలకొండలరావు, దరిశి మస్తాన్ రావు, శేగు క్రిష్టయ్య, భక్తులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఉపవాసాలు ఉండి గృహాల్లో ప్రత్యేక అలంకరణతో చేసిన పూజా మందిరాల్లో లక్ష్మీదేవి అమ్మవారిని ఏర్పాటుచేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యలూరివారిపల్లె లలితాదేవి ఆలయంలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన, భూమిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.

వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్రనామార్చనలు నిర్వహించారు. మహిళ భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వల్లూరమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, ఈఓ రమేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకుడు ఉమాశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



అయ్యలూరివారిపల్లెలో పూజల్లో పాల్గొన్న వైస్ ఎంపీపీ, నాయకులు, భక్తులు



గాజుల అలంకారంలో చెట్టుమహాలక్ష్మమ్మ

